సో॥, గురువారము
వెలువడు
జాతీయ పత్రిక
సంపుటము ౧౬
సంచిక ౨౬

గోలకొండపత్రిక

హైదరాబాదు దక్కన్
ఫా. శ. ౧౯౬౩
వృషసం॥ర
మాఘ బ॥ ౪
గురువారము
౪-౫-౧౩౫౧ఫ.

మలయా యుద్ధ పరిసమాప్తి

సింగపూరు మూడువైపుల ముట్టడి

జపానీయ స్థానాలపై అమెరికను నౌకల విజృంభణ

మలయాలో యుద్ధము

మలయాయుద్ధమునేడేరు జనవరి ౩౦వ తేది రాత్రితో తేలిపోయినది, ఎందుకనగా, అనాడుపగలు జపానీయ సేనలు సింగపూరువీరువునుండి ౧౮ మైళ్ళదూరమున మలయాపద్యరంగమందును, ౩౦ మైళ్ళదూరమున పశ్చిమరంగమునను, ౩౫ మైళ్ళదూరమున తూర్పురంగమునను, సింగపూరు సముద్రతీరమునందే జొహూరుబారునుండి ౩౦ మైళ్ళదూరము వరకు చేరిరి- మధ్యరంగమందు జొహూరుప్రభుత్వరాజధానియగు జొహూరుబారు ప్రాచపట్టణముతో మలయాను కలుపుకొనుటకు ౨౫ మైళ్ళదూరమున మలయాలోనుండు కుసైవద్ద యుద్ధమున సేనలకును పోరాటము జరిగినది- కూలైకు దుపార్శ్వమున రాపైర్ దూరములోనుండు సెడెనాకులో ౩౦వ తేదిన గొప్పయుద్ధముజరిగినది- పశ్చిమరంగమందు పాంటియాణ్ ఔపారు ప్రాంతమందు జరిగినది- ఈ కారణముచే బ్రిటీషువారి సేనలు అనాటిరాత్రి మలయానుండి తొలగించబడి సింగపూరుదీవిలోనికి చేర్చబడినవి- ౩౧వ తేదిన సింగపూరుపై జపానీయవిమానములదాడులు చాలతీవ్రముగా జరిగినవి- సింగపూరులో జొహూరునుకలుపుకొనుచున్న వంతెనను బ్రిటీషువారు చాలవరకు ధ్వంసముచేసిరి- ఇంతవరకు బ్రిటీషుసేనలు మలయాలో జపానీయ సేనలతో పోరాడినందువల్ల జపానీయ సేనలకు నష్టము కలుగుటయేకాక బ్రిటిషుసేనలకు తూర్పు ఆసియాప్రాంతమందలి యుద్ధమును సాగించుటకై క్రొత్తసహాయసేనలు వచ్చునంతవరకు వ్యవధి దొరికినట్లాయెను- తనకుకలిగిన లాభములని బ్రిటీషు సైనికాధికారి వివరించినాడు- ఇపుడు బ్రిటీషుసేనలు సింగపూరులో చేరి అక్కడికి సహాయసేనలు వచ్చుచున్నంతవరకు వదలక పోరాడుచుండెదమని చెప్పినారు- సింగపూరుచుట్టును జపానీయ సేనలు ముట్టడిచేయుచున్నవి- సింగపూరునుండి వైదుచేసిన జపానీయులను బ్రిటీషువారు ఇండియాలో ఉంచుదురట

బర్మాలోయుద్ధము

బర్మాలోజనవరి ౩౦వ తారీకునాటికి మోల్మీను కు తూర్పునయుద్ధము ప్రారంభమై దక్షిణమునకు కూడవ్యాపించి ౩౧వ తారీకునవరకు జరిగినది- తరువాత బ్రిటీషుసేనలు మోల్మీనునుండి సైనిక సామగ్రిని తొలగించి సాల్వీనునది కావలికి చేరినవి మోల్మీనుపై ౩౧వ తేదిన ఉదయం మధ్యాహ్నమురాత్రి జపానీయ విమానాలదాడులు చేయుటకుగాను బ్రిటీషువారు కూల్చిరి ౩౧వ తేదినపురము మోల్మీనుపైనను మర్తబానుపైనను బాంబులువేయబడినవి- జనవరి ౩౦వ తారీకు రంగూనుపై శత్రువిమానదాడులు జరుగలేదు- ౩౧వ తేదిజరిగినవి- జనవరి ౨౩వ తారీకునుండి ౨౯వ తారీకు వరకు ఇట్టిదాడులుచేయువచ్చిన జపానీయవిమానములనుండి ౫౦ బ్రిటీషుపక్షముచే క్రింద కూల్చివేయబడినవి- ఇంకొకమరి ౧౧ జపానీయవిమానాలుకూడ క్రింద కూల్చివేయబడినట్లు అనుమానించుటకు అవకాశమున్నదని బ్రిటీషువారు చెప్పుచున్నారు బ్రిటీషువారివి ౬ విమానాలు నష్టమైనవట-

బర్మానుండి భారతీయు లింకను ఆ సేనలు ఇండియాకువచ్చి చేరుకొనుచున్నారు-

చైనాలోయుద్ధము

జపానీయసేనలు దక్షిణక్వాంటుంగు రాష్ట్రములోని పైచాహట్టుమునుండి యొక్క ఉత్తరసీమనుండి జనవరి ౨౮వ తేదిన చేరగా అవిఅక్కడనుండి అనాడే తరిమివేయబడినవి, ఇచ్ఛేపశ్చిమసీమకు ఒకగ్రామానికి చేరిన జపానీయసేనలలో ఎక్కువ భాగము నాశముచేయబడినతర్వాత మిగిలినసేన పారిపోయెను- ఈ సేనక్వాంటుగ్-కొలూను రైలుబాటయందును పోక్లోకునడకుటకుండే పెద్దకట్టును ధ్వంసముగ పైపు పారిపోవుచున్నవి- పోక్లో సందిక్కడనే అవి తేదిపోయినవి మధ్య చైనాలో ఉత్తరకియాంగ్సిరంగమందు నాంచాంగ్ సు పైబుబిత లోనుండు చైనాసేనలస్థానములమీదికి వచ్చిన జపానీయసైనికదళము ముందుకురాకుండ

ల జపానీయులకొటలకు రైలుస్టేషనులకు చాల నష్టములను కలిగించుట యందు విజృంభించినారు,

డచ్చిఈస్టిండీసు దీవులలో యుద్ధము

డచ్చివారిఈస్టిండీసు దీవులలో బోర్నియోదీవియందునున్న బాలిక్ పాపన్ పీను దీవులలో యుద్ధముజరుగుచున్నది- జపానీయసేనలను డచ్చిసేనలు బాలిక్ పాపన్ వంటి కడ బోర్నియో ప్రధానమగు పాంటియానక్ లోకూడ ప్రతిఘటించుచున్నవి ఇక్కడవసేనలకు ముఖ్యమైన ఎట్టివస్తువుగాని తొలగించదిచ్చకొనిది జపానీయులకు చిక్కకుండ డచ్చివారిచే ధ్వంసముచేయబడినది- జపానీయులసేన పెర్మాంగుకొంటవద్ద దిగుటయు, సామాక్ యందిపోవుటయు పాంటియానకునద్దచేరుటకే ఆయుయుండును ఈరెండుచోట్ల జపానీయసేనలను డచ్చివారిసేనలు ప్రతిఘటించి పోరాడుచున్నవి

ఇవి యిట్లుండే జపానీయులయుద్ధనౌకలు, సేనలను మోసికొనివచ్చుచున్నఓడలు అంబోయినా వద్దచేరినవి ౩౧వ తేదిన అగివిపై విమానాల నుండి బాంబులను,నౌకలనుండిఫిరంగులను అదీవిమీదనైవేయబడినవి దీని మొలుక్కాస్ అనబడుద్వీపకూటములలో నొకటి, ఇదిచిన్నదైనను డచ్చివారి ఈస్టిండీసుదీవులయందలి రెండవపెద్దనౌకామూలస్థానము ఇదియందిచి విమానాశ్రయస్థానము

మిస్సాహాలోడచ్చివారిగోరిల్లాయి జపానీయసేనలను చికాకుపెట్టుచున్నారు-

అర్పిపెలాగోదీవిపైజపానీయవిమానాలుజనవరి ౩౦వ తేదినబాంబులను వేసినవి

డచ్చివారివిమానాలు కట్టిందుపై బాంబులను వేయుచున్నవి

ఒక జపానీయ జలాంతర్గామి ౩౦వ తేదిరాత్రి డచ్చివారినౌకచే నాశముచేయబడినది

ఈదీవులలోను మెన్దా యందు పట్టుకొనబడి యుండబడిన జర్మను ఖైదీలు భారతదేశానికి పంపించబడుచున్నారు

న్యూగినీలో యుద్ధము

న్యూగినీ ఉత్తరతీర ప్రాంతమున హాడాంగు నుండి జపానులను పంపించి వేసినారు- సాలమన్ దీవులలో తులాగినుండికూడ జపానులను పంపించివేయబడినారు- ఈదీవులలో బూకాను జపానీయ సేనలు ఆక్రమించినవి బిస్మార్క్ అర్చిపెలాగోలోని వ్ను జపానీయులఆక్రమించినారు- రాబౌలు కడ జపానీయులతో ఆస్ట్రేలియావారిసేనలు పోరాడుచున్నవి రాబౌలులో శత్రువునకు పనికిరాగల సామగ్రిఅంతయు ధ్వంసము చేయబడినది- న్యూబ్రిటన్ లో రాబౌలు పార్శ్వమువద్ద మూడుజపానీయనౌకలు బ్రిటీషువిమానాల దెబ్బలచే జనవరి ౨౯వ తేదిరాత్రి ముంచివేయబడినవి,

న్యూగినీలో రాబౌలుకుపడమట ఆస్ట్రేలియావారిగొరిల్లాసేనలు పనిచేయుచున్నవట

చర్చిలు గారు తమ ఉపన్యాసములో ఇప్పట్లో ఆస్ట్రేలియావారికి జపానునుండి భయములేదని చెప్పినను ఆస్ట్రేలియాప్రభుత్వమువారు అయిలి ప్రాయముతో ఏకీభవించుచుండుట లేదని రూట వివిలేదని కనపడుచున్నదట- ఆస్ట్రేలియావారు అంకోళంతోనే తమదేశమందు శత్రువునకు ఉపయోగించునట్టి సామగ్రిఅంతయు శత్రువునకు చిక్కకుండ చేయుటకై ఏర్పాట్లు చేసికొనుచున్నారట ఇపుడు కనడాప్రభుత్వమువారు పసిఫిక్ ప్రాంతమందు ఆస్ట్రేలియావారికి తోడ్పడుటకై సేనలను పంపించెదమని చెప్పినారు.

న్యూగినీలోబూనాలో, సాలామావాలపైన పోర్టుమొరెస్బీ జనవరి ౩౦వ తేదిన బాంబులు వేసినవి జపానీయసేనలు దిగినారు కొయుపాంగ్ ఆస్ట్రేలియావిమానాలువేసినబాంబు ఒక జపానీయ నౌకకు తగిలినది-

ఆస్ట్రేలియాప్రభుత్వ యుద్ధమంత్రియగు ఫోర్డ్ గారు జనవరి ౩౦ వ తారీకునపర్యటించుచు అస్ట్రేలియాపైకి ఇప్పుడలాయుద్ధము వచ్చేటట్లులేదనువార్తలు గాలిస, సామముతో ఆస్ట్రేలియాప్రభుత్వము ఏకీభవించదనిచెప్పిరి ఆస్ట్రేలియా ప్రభుత్వము తనయత్నము లను మానుకొనదనియుచెప్పిరి

పసిఫిక్ యుద్ధసమితి అనుదానిని అందరులో నీర్పరచునివయమై ఆస్ట్రేలియా ప్రభుత్వమునకును సంభాషణలింకను జరుగుచుచేయున్నవి-

ఫిలిప్పైనుద్వీపులలోయుద్ధము

ఫిలిప్పైనుదీవులలో నూదిసు సంఘటనలో జపానీయసేనలు, కొద్దిగా దిగినను విశేషముతప్ప మరేవిశేషమున్నలేదు- బాటను ద్వీపకల్పములో జపానీయసేనలను అమెరికను సేనలు చెదరగొట్టినట్లు ౨౮వ తేదినాటి సమాచారము

ఫిలిప్పైనుదీవులలో బాటన్ ద్వీపకల్పమందు అమెరికావారిసేనలను భేదించుటకై జనవరి ౨౦వ తారీకున జపానీయసేనలుచేసినయత్నములు భగ్నముచేయబడినవి ఈరంగమునకు క్రొత్తజపానీయ సేనలువచ్చిచేరినవి అందువల్ల జపానీయులొకగొప్ప పోరాటమును ప్రారంభించనున్నారని ఊహించబడుచున్నది

ఇట్టిప్రారంభమునకుముందు జనవరి ౧౨ వ తారీకున జపానీయువిమానాలనుండి బాటనులోని అమెరికను సేనల శ్రేణులలో కరపత్రములు కొన్ని పడవేయబడినవి వాటియందు అమెరికనుసేనలసాయము తప్పిపోయినట్లు ఆసేనల అధిపతి జపానీయులకు లొంగవలెనని కోరబడినది తర్వాతిపుడు జపానీయ విమానాలనుండి మరి కొన్ని కరపత్రములు వదలబడినవి అందులో ఫిలిప్పైనుసేనలలోని సైనికులు లొంగవలెనని కోరబడియున్నది మరియువారల సేనాధిపతి బుద్ధిహీనుడగుటచేత లొంగ నిరాకరించుచున్నట్లుకూడ అందు పత్రములందు తెలుపబడినది

రష్యాలో యుద్ధము

ఇదేకాలమందు రష్యాలోరష్యావారిసేనలుచాలా ప్రదేశములను పునరాక్రమించినవి మాస్కో రంగములో అవిపెఱకిలూకినుండి దక్షిణముగా స్మోలెన్స్కు పైకిపోవుచున్నవి జనవరి ౧౮ వ తేదిన అవిఈరంగమందు పశ్చిమమున మొసాయిస్కు మిడూతోవ్ అను పట్టణములను, దక్షిణమున బోరొవోస్కు, మెయిదిన్ లాబోవాయానుపట్టు కొనినవి యుక్రెయినురంగములో అవిన్నిప్రోపెట్రోవ్స్కువరకుచేరినవి భోల్పువు, టోరాపెట్జ ను రష్యనులు పునరాక్రమించినట్లుజర్మనులొప్పుకొనుచున్నారు రష్యాలోయుద్ధముప్రారంభమైనది మొదలుకొని జనవరి ౨౫వ తేదివరకు రష్యావారి ఉత్తరప్రాంతపునౌకాదళము జర్మనుసేనలను గొనిపోవుచుండిన ౪౦ నౌకలనుముంచివేసినట్లు రష్యనులు ప్రకటించినారు,

రష్యాలో మాస్కోరంగమందు రష్యావారిసేనలు నైఋతిదిశను,దక్షిణమునను ముందుకుపోవుచున్నవి కాలినినుదిశలోఅవి ఒకగొప్ప సైనికప్రాముఖ్యముగలపట్టణముచేరినవి- తూర్పు నకు ఆ స్కేయమునన్నూడ అవిజయముగాంచి ముందుకుపోయినవి-యుక్రెయినురంగమందు డ్నేపరునదినుండిఅవి ౬౦ మైళ్ళదూరముపోయినవి- లెనిన్గ్రాడురంగములో కూడ ఒక రైలుబాటవద్ద రష్యావారుదెబ్బతీసినారు- ఇపుడు ఖార్కోవు, ఓరెల్ ప్రాంతముల్లు, కలికియోలూకి అనుపట్టణాలు జర్మనులచేతులలోనుండి పోయినట్లున్నదట- జనవరి౨౧వ తేదిన జర్మను అధికారులుగావించిన ప్రకటనలో కుర్స్కు ప్రాంతమందు జర్మను సేనలు ఎదురుదాడిచేసి విజయముపొందినట్లుచెప్పబడినది-

ఆసేనలు జర్మనుసైనికులు రష్యాయుద్ధరంగమునుండిపారిపోయి తూర్పుజర్మనీలో చేరుచున్నట్లు రష్యనులుచెప్పుచున్నారు-

లిబియాలో యుద్ధము

జనవరి ౨౫వ తేదినుండి ౨౮వ తేదివరకు లిబియాలో యుద్ధమునుగురించివచ్చినవార్తలలో జర్మనులు ఎదురుదాడులనుప్రారంభించి కొంతవిజయమును పొందినట్లు తెలియుచున్నది- జర్మను సేనలుఅఘీలానుండి ౧౫౦ మైళ్ళదూరమునందుండు మూసూస్ అనుచోటికి చేరినతర్వాత అక్కడజర్మనుసేనలను బ్రిటీషువారు అను పోటు జరిగెను మూసూస్ అనుచోట బెంఘాజికి ౬౦ మైళ్ళదూరానన్నది. ౨౮వ తేదినాటికి అవి బెంఘాజిని పునరాక్రమించినవి బెంఘాజిని బ్రిటీషువారిచాలఉపయోగకరమైన ఒకరేవుదక్కకుండపోయినట్లైనది బెంఘాజినుండి ఎల్ అలీయార్ మీదుగా బార్సికిపోవురైలుబాటపైనుండు రెజిమా ను జర్మనుసేనలుచేరినవి- అక్కడ పోరాటముప్రారంభమైనది జర్మనుసేనలమీదను విమానాశ్రయములమీదను, యుద్ధసామగ్రులమీదను ఆఫ్రికాలో బ్రిటీషువిమానాలు బాంబులను వేయుచున్నవి

దిగబడిపోయినవి జనవరి ౨౯వ తేదిన జర్మనుసేనలు బెంఘాజినుండి ఎల్ అలియారు పోవురోడ్డుపై రెజిమాచద్దకుచేరి, ఆనాటిరాత్రియగు నరికి బెన్ మా కితుత్తరమున టూక్రాకుపైవుకుపోవు సముద్రతీరమందలి రోడ్డుకు చేరుకున్నవి అందు బ్రిటీషు సేనలు ఇంకను జెబెల్ భాగములో చేరబడిన మునిసు ప్రాంతమందు ఈశాన్యదిశమైపుగ వచ్చుచేయుచుండిన జర్మనుసేనలు అక్కడి బ్రిటీషు సేనలను చూడగానే పారిపోయినవి బ్రిటీషువిమానాలు జర్మనుసేనలపై బాంబులను వేయుచున్నవి-

ఫిబ్రవరి ౧ వ తేదినాటి విశేషాలు

మలయాలోయుద్ధము జపానీయులు సింగపూరునకుత్తరము మలయాలోని తూర్పున లోక్కి రోపావాయవ్యదిశ అంచునను,పడమటమలయాతీరమున పనాంగును ఆక్రమించి మూడువైపుల సింగపూరును ముట్టడివేసియున్నారు- ఇపుడు సింగపూరును ఒకవైపునుండే మార్గమునిగిలియున్నది. అదిఉత్తరమున స్ట్రైట్సుకాదు గాను, దక్షిణమునుండి రియోఆర్చిపెలాగో గుండాను, సింగపూరునకు దక్షిణమున చిన్నచిన్నగుదీవుల కూటముమీదుగాను పోవుమార్గము, సింగపూరును నీర్లు మలయాలోనుండి రాకనేను మలయాసింగపూరులనుకలుపు సేతువు భగ్నముచేయుటచే అవియిపుడులభించదు సింగపూరులో భూమినుండివచ్చు నీర్లునైనలభించునట కాని దీనివల్ల ఒకచిక్కు ఏమనగా విమానాలనుండి రక్షణకై గోతులుత్రవ్వకొనుటకష్టముగనున్నది మొత్తముమీద సింగపూరునుగడుసుతో జాలేవచ్చినది కాని బ్రిటీషువారు సింగపూరును సర్వవిధముల రక్షించుకొని దృఢనిశ్చయుతై యున్నారు సింగపూరునుండి మలయాలో జొహోరుమీదికి ఫిరంగులు పేల్చబడుచున్నవి

సింగపూరుపై జపానీయవిమానాల దాడులు జరిగినవి

బర్మాలోయుద్ధము.- బ్రిటీషు సేనలు మోల్మీను నుండి తొలిపోయినవి జపానీయవిమానాలను ఫిరంగులను ఎడతెగకుండ వాటిపై దెబ్బలనుతీసినవి గాని అంతగొప్పనష్టమేమీ కలుగలేదని బ్రిటీషువార అనుచున్నారు. ఆ దు సాల్వీనునదీతీరమున బ్రిటీషుసేనలు జపానీయుల నెదిరించి పోరాడగలవట అవకాశమొదవినట్టున జపానీయ సైన్యాలున్నవి అని మర్తబాన్ మీదికి పోవచ్చును. ఫిబ్రవరి ౧వ తేదిరాత్రి రంగూనుఉత్తరమున విమానాశ్రయముపై నాలుగువారులు బాంబులు వేయబడినవి

చైనాలోయుద్ధము.- దక్షిణ క్వాంటుంగురంగములో పైపాప్రాంతమందు ఎదురుదాడులను చేయుచుండిన చైనీయసేనలు తుపునది ఉత్తరకు గట్టునకునుండు పోక్లోకట్టములో జనవరి ౩౦ వ తారీకున ప్రవేశించినవి జపానీయసేనలు అక్కడినుండి వెళ్లిపోయినవి జపానీయసేనలు అందులచేరియుండినవి ఇదిక్వాంటుంగుసరిగా తూర్పు)

నదున్నది క్వాంటుంగ్-కౌలూను రైలుబాటపై పి క్లౌంగుకుఉత్తరమున స్థానములనుండి చైనీయసేనలను తొలగించుటకై జపానీయసేనలు చేసిన యత్నము భగ్నముచేయబడినది-మధ్యచైనాలో నాన్చాంగునకు యుద్ధముజరుగుచున్నది- యాంగ్సీనది ఇచాంగుకు ఉత్తరమున చైనీయస్థానాలపై జపానీయులు దెబ్బతీయుటకు ౨౮వ తేదివరకు తరమబడెను- ఉత్తరహోనాన రంగములో ౧౦ ... జపానీయులు ... లౌకు ... క్వాంటుంగ్-కౌలూను రైలుబాటపై ... యుద్ధముజరుగుచున్నది-

డచ్చిఈస్టిండీసులోయుద్ధము. ఈదీవులలో పశ్చిమబోర్నియోరాజధానినగరమగు పాంటియానక్ పట్టణమునుపట్టుకొంటిమని జపానీయులుప్రకటించినారు బోర్నియో పడమటిఅంచున పాంటియానక్ విమానాశ్రయమునుకూడ పట్టుకొంటిమని ప్రకటించినారు చీనాసముద్రములో అంబోయినా దీవికడ్డ విమానాశ్రయమువద్ద జపానీయులుచేరిరట, దక్షిణబోర్నియోలో జపానీయ విమానాశ్రయముపై జపానీయవిమానాలు బాంబులనువేసినవి- అనిసెవాపో జలసంధిలోని నౌకలపైకూడ బాంబులనువేసినవి.

ఫిలిప్పైనుదీవులలో యుద్ధము.- ఈదీవులలో బాటన్ లో జనవరి ౩౧వ తారీకున జపానీయ సైన్యాలు యుద్ధములో అమెరికాసైన్యములచే తరిమివేయబడినవి మనిలాసింధుశాఖదక్షిణముపైపున కొరిగిడారు కొండకు దెబ్బతీసి చేయుండిన జపానీయసైన్యాలపై అమెరికన్ ఫిరంగులు దెబ్బలనుకరిపించినట్లు ప్రకటించినది

అమెరికానౌకలచర్య.- అమెరికానౌకలుతీవ్రదాడులు చేసిన మార్షల్ దీవులలోను, మాకిన్ దీవిలోను జపానీయుల విమానాశ్రయములమీదను నౌకాశ్రయములమీదను గొప్పదెబ్బలను తీసి చాలనష్టంకలిగించినట్లును, ౧౧ అమెరికను విమానాలు ఇందులో నష్టపడినట్లును అమెరికను ప్రకటించినారు.

రష్యాలోయుద్ధము రష్యాలో అలోపుననుత్తరమునటాగన్రాగు ౧౦ మైళ్ళపడమట లొస్టోవోయి అనుపట్టణమును రష్యనులుఆక్రమించినారు

లిబియాయుద్ధంలో విశేషమేదిలేదు

నౌకావిఘాతాలు: ఆఫ్రికాలో జర్మనుసేనలకు సామగ్రిగొనిపోవుచుండిన నౌకలు రెండింటిని మధ్యధరాసముద్రములో బ్రిటీషువారుకొట్టినారు. అవి మునిగిపోయి యుండవచ్చునని నమ్ముచున్నారు- ఇది జనవరి ౩౦వ తేదిన జరిగినది-

దక్షిణ ఆఫ్రికాలోకుట్ర.- దక్షిణఆఫ్రికాలో రాండులో ఆయుధాలశక్తికేంద్రమైన యంత్రశాలను ఎవరోకుట్రదారులు ధ్వంసముచేసినారు-అందుపై ప్రభుత్వమువారు ఇట్టినేరాలు చేయువారలకు మరణదండనవరకుకూడ విధించుటకవకాశముండునట్లు ఆజ్ఞలుచేయబడినవి-

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర మాఘ బ॥ ౪ గురువారము

జాగీరు రైతుల కోరికలు.

హైదారాబాదు ప్రభుత్వమువారు జాగీర్దారులకొక నియమావళిని శాసించుచున్నారు. అందులకై వారొక చిత్తు నియమావళిని అచ్చుకొట్టి జాగీర్దారుల అభిప్రాయాన్ని కోరినారు. ఎవరికొరకు నియమావళి చేయుదురో వారికోరికలనుగూడా తెలిసికొనుట మంచిపద్ధతి. అట్టివారు తాము గొంతెమ్మ కోరికలనుకూడా కోరవచ్చును అది సహజమే. కాని అందు ఎంతవరకు సమంజసత్వముయున్నదో దానినిమాత్రమే గ్రహించుట భావ్యముగా ఉండును. అయితే ఈవిధముగా అభిప్రాయమడుగుట ఇదే మన రాష్ట్రములో మొదటి పర్యాయముగా కనబడుచున్నది. హైదరాబాదు రాజ్యాంగ శాసనమును చేయుటకు పూర్వము ఒక కమిటీని ఏర్పాటుచేసిరి ఆకమిటీ స్పష్టముగా తాము ప్రజలయొక్కయు ప్రజాసంస్థలయొక్కయు ప్రజానాయకులయొక్కయు అభిప్రాయములు తీసుకొందుమని ప్రకటించినట్లు కానరాదు. ప్రభుత్వమువారును ప్రజల అభిప్రాయములను తీసుకొనవలెనని కమిటీకి ఆజ్ఞయిచ్చినట్లు కానరాదు. ఇప్పుడు జాగీర్దారుల పట్ల ప్రభుత్వమువారు అవలంబించిన పద్ధతి బాగాఉన్నది. కాని ఇందులోను ఒక చిన్న లోపము కనబడుచున్నది. ఏజాగీర్లకొరకై నియమావళిని శాసించనున్నారో అట్టి జాగీర్లలో ఒక్క జాగీర్దారులే లేరు. అందురైతులుకూడా ఉన్నారు జాగీర్దారుల అభిప్రాయాన్ని అడిగినప్పుడు రైతుల అభిప్రాయాన్ని కూడా విచారించవలెను. "రైతు ప్రముఖులుకాని రైతుసంఘాలుకాని తమతమ దృక్పథాలుకూడా వెల్లడించవచ్చును" అని సెలవిచ్చిన బాగుండెడిది. అవిధముగా చేయలేదు. చేయనంతమాత్రాన ఊరకుండుట లాభకారి కాదని తలచి జాగీరురైతు సంఘమువారు రైతులదృక్పథములో నియమావళి యెట్లుండవలెనో అవివరములను తెలుపుకొన్నారు. వాటినిమేము ఇదివరలోనే ప్రకటించియున్నాము.

జాగీరుప్రజలు కోరిన నియమావళిలోని మార్పులు చాలా సమంజసముగా ఉన్నవి. వాటివలన జాగీర్దారులకు ఆర్థికముగా కాని యితరవిధములలో కాని నష్టముకానరాదు. జాగీర్దారుల కోరికలను గురించి యిదివరలో మేమొకమారు విమర్శించి యున్నందున మరల ఆసంగతిని గురించి వ్రాయనవసరములేదు. జాగీరురైతులుకోరు మొదటి హక్కు ఏమనగా- ఖాల్సాలోని రైతులకు ఏవిధమయిన పరిపాలన మున్నదో అదేవిధమగు పరిపాలనము తమకును ఉండవలెను. ఇందు కొత్త విషయమేమియులేదు. ఖాల్సాలో ఒక పరిపాలన జాగీర్లలో రెండవపరిపాలన ఉండనేరదు అట్లున్నచో ఒక్కొక్కజాగీరు ఒకస్వతంత్ర సంస్థయగును అది హైదరాబాదు ప్రభుత్వానికి భిన్నించినదగును జాగీర్లను ఆసఫియావంశమువారు జాగీర్దార్లకు ప్రసాదించిననాడు జాగీర్లనుండి ఖాల్సా పద్ధతుల ప్రకారము వచ్చు ఆదాయమునుమాత్రమే అనుభవించుటకై యిచ్చియుండిరేకాని జాగీరురైతులనుగూడా వారి హక్కులనుగూడా అనుభవించుటకై వారికియ్యలేదు. జాగీర్దారులు సహితం ఖాల్సా ప్రభుత్వానికి లోబడినట్టివారలే. ఖాల్సాలో ఏపన్నులున్నవో అవి మాత్రమే వసూలుచేసుకొన నర్హులు. ఖాల్సాలోని ప్రజలకేసౌకర్యాలు కలిగించినారో అవన్నియు జాగీర్లలోను కలిగించుటకు బాధ్యులు.

జాగీర్లరైతులు సరిగా పన్నులు చెల్లించకుండిన జాగీర్దారులు రైతుల భూములను జప్తిచేసి వేలమువేయు అధికారములు లేనివారైయున్నారు. ఇంతవరకునులేని అధికారాలను కొత్తగా వారికకముందు మాత్రము ఇచ్చుట భావ్యముకాదని జగీరురైతు సంఘమువారు ఆక్షేపించుచున్నారు. బ్రిటిషిండియాలోకూడా పిఠాపురము బొబ్బిలి, నూజివీడు, విజయనగరము మున్నగు చాలా పెద్దపెద్ద జమీందారీలు కలవు ఆజమీందారులకుకూడా నేరుగాపన్నుల బాకీలకై భూమిని జప్తిలు చేసి వేలము వేయు అధికారములేవు మనజాగీర్లలో చాలా తావుల అక్రమపుపన్నులను వసూలుచేయుచున్నారనిరైతులెన్నియో మారులు మొరపెట్టుకొని యున్నారు. నేటికిని మొరలు తగ్గలేదు. పెద్దపెద్ద జాగీర్లలోనే అక్రమమగు పన్నులు ఖాల్సాలో లేనిపన్నులు, వసూలు చేయుచుండినప్పుడు జాగీర్దారులకు, సక్రమమగు పన్నులకొరకే యనుకొనుక, జప్తులుచేసి వేలము వేయు అధికారాలిస్తే బీదరైతుల భూములన్నియు రెండుమూడేండ్లలో స్వాహా అయిపోవును ఏకొలదిమంది జాగీరు బంధువర్గమువారో రైతులభూములను అగ్గువసవాళ్లకు కొని భూస్వాములై పోవచ్చును

జాగీర్దారులకు కొన్ని సందర్భములలో మాల్గుజారీ విషయములలో తీర్పులుచేయు అధికారములియ్యనున్నారట జాగీరురైతు సంఘమువారు తమవలికల కట్టి అధికారాలియ్యవద్దని అనుటలేదు జాగీర్దారులు చేసినతీర్పులపై మురాఫాలను భూమ్యాదాయ శాఖలో చేసుకొను హక్కు రైతులకుండవలెనని తెలుపుకొన్నారు ఇదిన్యాయముగా ఉన్నది.

జాగీర్లలోని ఉద్యోగుల నియామకము విషయములో ఖాల్సాలో పనికిరానివారని తీసివేయబడిన అధికారులను ముసలివారై శక్తి చాలనివారని పెన్షనిచ్చి యింటికిపంపబడిన అధికారులను నియోగించకూడదని జాగీరురైతు సంఘమువారు కోరినారు. మరియు న్యాయస్థానశాఖలో ఏవిధముగా అర్హులైన వారి నియామకము హైకోర్టువారి సెలవుతో జరుగుచున్నదో అదేవిధముగా ఇతర శాఖలలోని అధికారుల నియామకముగూడా జరుగవలెనని జాగీరురైతు సంఘమువారు కోరినారు. ఇదియుసరియగు కోరికయే- మొత్తముపై ఈసంఘమువారు కోరిన కోరికలు న్యాయబద్ధములైనవి [illegible] ప్రభుత్వమువారు వాటిని దృష్టిలో నుంచుకొని నియమావళిని ఉభయ వర్గ లకును హితము కలుగునట్లుగా చేయుదురు గాక [illegible]

జనగామలో చండిక యాగము

(జాబి)

ఈగ్రామములో చండికయాగము ఫాల్గుణ శు౹౹ ౧నుండి జరుపగలందులకై వైశ్యసంఘమువారు మరియు యితరప్రముఖులు చాలాచురుకుగా పనులనడిపించుచున్నారు యాగమునకు మొత్తం (౧౦౦౦౦)పదివేలరూపాయలు ఖర్చుఅగునని అంచనావేసి యిప్పటికే దాదాపు ౬౦౦౦ రూపాయలుప్రోగుచేసినారు ఈయాగపుముఖ్యోద్దేశము బీదలకు అన్నదానముచేయుట, వేలకొలది బీదజనులకు అన్నదానము చేయుటకు తగినవసతులు, మంటపములువేయుచున్నారు అన్నదానములో బ్రాహ్మణ,వైష్ణవుల శైవుల, వైశ్యుల, మరియితరుల ఆచారములననుసరించి వసతులుచేస్తున్నారు. ఈస్థలములు ఆగ్రామ వైశ్యజన సంఘముసభ్యులైన మరియొరండయింకన్నగారి దొడ్డిలో, మరియు మాదిశెట్టిపాపయ్యగారి దొడ్డిలో పై అన్నదానములుజరుగగలవు కేవలము బీదలఅన్నదానమునుగురించి శ్రీ అక్కినేపల్లి జానకిరామారావుగారు (జాగీరుదారు కొండగడప, ఆలేరు గిన్ని యజమానులు) కొంతధనము (అనగా కొన్నికండలు)యిచ్చినారు వారితరఫునుండి ఆలేరు వెంకటరావుగారు చాలాశ్రద్ధగాపనిచేస్తున్నారు యాగమువిర్పాటులకై దాదాపు ౧౨౦౦ దివాలంటీర్లను ప్రోగుచేసినారు బీదల అన్నదానముమాత్రము దాదాపు ౫౦౦౦లు జరుగునని తెలియుచున్నది. ఇట్టి కరువుకాలములో అన్నము చాలినంతదొరకక కష్టపడుచున్న బీదలకు యెంతో మేలుచేసినవారైనారు. ఈగ్రామమువారేకాక పరిసరగ్రామముల బీదవారు యాగమునకై నిరీక్షించుచున్నారు- హరిజనులకుగూడ తగిన వేరేవసతులు యేర్పాటు చేస్తూవున్నారు- ఈచండికయాగములో పాల్గొనుటకై చాలాప్రదేశప్రముఖులకు ఆహ్వానపత్రములుపంపుచున్నారు ఫాల్గుణశు౹౹ ౧నుండి శు౹౹ ౧౧ వరకు యజ్ఞములుజరుగును- అతర్వాత యింకొన్నిదినములవరకు బీదలకు అన్నదానములుజరుగు యేర్పాట్లు చేస్తువున్నారు.

ఆంధ్రోద్యమము

బీబీనగరు (జాబి) ౩౦-౮-౫౧ ఫ

౨౯-౮-౫౧ గురువారము రోజున ఏదులాబాదులో శ్రీ సుదర్శనముగారి గృహమున షర్తాలుకా ఆంధ్రమహాసభ కార్యకారిణీ సమావేశముజరిగెను సమావేశమున ఎనమండుగురు సభ్యులు పాల్గొనిరి శ్రీ రాం నారాయణరెడ్డి అధ్యక్షులవారు సమావేశమునకు రావనందున ఉపాధ్యక్షులగు శ్రీ సుదర్శనముగారు అధ్యక్షతవహించిరి మాగ్రామములవిత్తనాలుకూడ తెల్లినందున పూర్తిగ ఫీయిక్సకలయునని తీర్మానించిరి- యుద్ధము భారతదేశముపై ప్రసరించినందున భారతప్రజలకు ధనమాన ప్రాణనష్టములకు గురికాకుండ చూడవలయునని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించిరి తెల్లవారిఉదయము ఉపాధ్యక్షులగు శ్రీ సుదర్శనముగారు కార్యకారిణీ సభ్యులగు పి-వి-యల్ గుప్తాగారు శ్రీ కోదండరాంరెడ్డిగారు ఏదులాబాదునుండి పర్యటనమునకై బయలుదేరి పిల్లాయిపల్లి, ఒండరాంరాల కొన్ని మధిరగ్రామాల చూచి అక్కడిపరిస్థితులు తెలుసుకొని పిల్లాయిపల్లిలో రాత్రి ఎనిమిదిఘంటలకు పాఠశాలలో అంతరంగిక సమావేశముజరుపగల సమావేశమునకు ఒండరాంరాల పిలాయిపల్లి రైతులు యాభైకిమించి పాల్గొనిరి- ఆంధ్రోద్యమమునుగురించి ప్రజలకు తెలియునట్లు ఉపన్యసించి తెల్లవారి ఎవరిగ్రామమునకువారు వెళ్లిపోయిరి-

---

హైద్రాబాదునగరములో ప్లేగుఏమిన్ని లేదు చుట్టుపట్ల గ్రామములలోను లేదు. ఉస్మానాబాదు బీదర్ మహబూబునగరు జిల్లాలలో బహుమట్టెలలో కొంచావులు ప్లేగువల్లకలిగినవి-

---

భారత దేశానికంతటికిని సాధారణ భాష

ప్రొఫెసర్ అమరనాథ్ గారి అభిప్రాయము

ప్రొఫెసర్ అమరనాథ్ ఝాగారు "హిందూస్థాన్ రివ్యూ"లో ఈక్రింది వ్యాసము వ్రాసినారు —

"భారతదేశమున కంతటికిని సాధారణభాష ఏదిఅనువిషయము మహోపద్రవకరమైనంతఎక్కువైనది- కాని అది యూరపులోకంటె భారతదేశములో ఎక్కువక్లిష్టమైనదికాదు- నేను దక్షిణ భారతదేశమున మాట్లాడుచుండుటలేదు- కాని తూర్పుహిందూస్థానములోను, పశ్చిమ హిందూస్థానములోను ఉత్తరహిందూస్థానములోను ఇటీవలివరకు గొప్పవిజ్ఞానసంబంధ ప్రయోజనములకై అధునికభాషలను ఉపయోగించియుండలేదు- నూరు ౨౦౦ ఏండ్లక్రిందటివరకు సాహిత్యమందు ఎక్కువభాగము కావ్యములతోను, భక్తిగీతములతోను, శృంగారగేయములతోను పరిపోయినది- పెద్దవిజ్ఞానవిషయముల చర్చలు సంస్కృతభాషలో జరుగుచుండెను-ఆభాష భారతదేశ మంతటను ఆర్యులైనను ద్రావిడులైనను విద్వాంసులకు హిందువులందరికిని అర్థమగుచుండెను. ప్రాచీన బౌద్ధులైన గ్రంథములుగూడ సంస్కృతభాషలో నేయుండెను ఇటువంటి అవసరములకు ముసల్మానులు, రాజాస్థానములందు తిరుగుచు, ప్రభుత్వోద్యోగములయందుండినట్టివారలును(కాశ్మీరీయులు,కాయస్థులు ఖత్రీలు-ఈవిషయమున ప్రసిద్ధులు)అరబ్బీభాషనోలేక పార్సీభాషనో ఉపయోగించుచుండిరి-

ఉర్దు, హిందీ, హిందూస్థానీ భాషలు

గూర్టెకోర్టులో న్యాయస్థానాలలో ఫార్సీనివదలివేసి, దేశీయభాషలను నెలకొల్పినతర్వాతనే అధునికభాషలకు ప్రాముఖ్యముకలిగినది. "బెంగాలి, గుజరాతి,మరాఠి, తమిళము, తెలుగు, కన్నడము, మళయాళము ఇవి మంచి అభివృద్ధికివచ్చినవి.

మొత్తము ఉర్దువాఙ్మయము భారతప్రకృతికి [illegible] దూరమైనది అదిభారతీయము కాదు, ఇటీవల హిందీరచయితలు తమభాషను కృత్రిమముగాను అడంబరముగాను ఉంచునట్లు చేయుధోరణిలో పడినారు- అందువల్ల హిందీకూడ భారతదేశానికంతటికిని సాధారణభాష కాజాలదు, హిందీరచయితలు హిందీభాషను ఏవరిమధ్యవుట్టెనో అట్టి జనసామాన్యమునకు సులభముకాకుండ చేయుచున్నారు హిందూస్థానీభాషకు భవిష్యత్తేకనిపించుటలేదు అది ఆసాన్నిహిత్యముతో నేపుట్టినది అన్నిపక్షాల రచయితలును దానితోవైరము గలిగియున్నారు ఉర్దూపక్షమువారికి అదిఉర్దూ-యనకే గాని యిష్టముకాదు హిందీరచయితలు కొందరు గ్రామ్య జనసామాన్యమునహిందూస్థానీ సంకరభాషయైనదనియు, దానివలన హిందీకి హానికలుగుచున్నదనియు గోలపెట్టుచున్నారు, బీహారు ప్రభుత్వమువారి ఒక పత్రికలోని హిందూస్థానీవాక్యము చూడగా అది బీహారు రాష్ట్రగ్రామవాసుల ముసల్మానులకుగాని మొత్తముజనసంఖ్యలో నూరింట డెబ్బదికంటె ఎక్కువగానుండు హిందువులకుగాని అర్థమగుటలేదు

సంస్కృతము

ఉర్దుతప్ప తక్కినభాషలన్నియు గొప్పవిజ్ఞాన సంబంధములైన విషయములకొరకు సంస్కృతభాషను శరణ జొచ్చుచున్నవి- ఈమాటలు భారతదేశమంతటను అర్థమగును సంస్కృతభాషననుసరించి ఒక్కొకక్రొత్తపదమును సృష్టించినచో అది బెంగాలిమరాఠి,గుజరాతి తమిళము, తెలుగు కన్నడము మళయాళము వీటిలో దేనినిమాట్లాడువారలైనను అర్థమగును ఈవిషయమును గహించియే డాక్టర్ రాజేంద్రప్రసాదు, డాక్టరు జాకీర్ హుసేన్ గారలు మదరాసు,బెంగాలు బొంబాయిరాష్ట్రములకు సంస్కృతమువెక్కువగాకలిసిన హిందూస్థానిగాను నీకారము చేసినారు- అందువల్ల నేను భారతదేశానికంతటికిని సాధారణభాషకాగలదేదిగానియున్నచో అది సంస్కృతమెక్కువగా కలిసినభాషగానేయుండవలెనని నాతలంపు

అంతర్జాతీయ వ్యవహారాలకు ఇంగ్లీషు తప్పనిసరి ఇంతవరకును మనశాసనసభలలోను హై [illegible] లోను ఇంగ్లీషుభాష ఉపయోగింపబడుచుండినది మనకది ఎంతకిట్టనిదైనను, ఇంగ్లీషుభాషయొక్క సంస్కరణఫలితము లేనిచో భారతజాతీయకాంగ్రెసు మహాసభ మొదటసమావేశమై యుండెడిదేకాదు ఫిరోజిషా మెహతా, సురేంద్రనాథ బెనర్జీబిపిన్ చంద్రపాల్,దాదాభాయినౌరోజి గోఖలేగారలు ఇంగ్లీషుసాహాయ్యములేకుండ అఖిలభారతదేశమును పురికొల్పి యుండగలిగెడివారలుకారు భారతీయులు ఈభాషను ఒకశతాబ్దివరకు నేర్చుకొనినారు నాయకులుదానిని సులువుగామాట్లాడగలరు కాని సామాన్యజనులుదానిని మాట్లాడలేరు కేంద్రశాసనసభలోను ఫెడరల్ కోర్టులోను ఇతరరాష్ట్రముసమావేశములందు అదియున్నంతవరకు దానినివాడవచ్చును

ఖాదీ సంస్థకు ఉదారదానము

అఖిలభారత చరఖాసంఘము యొక్క కేరళ రాష్ట్రశాఖకు భవనము నిర్మించుటకును, అక్కడ నూలువడకుట, బట్టలనేత మున్నగుపనులను జరిపించుటకును కాలికటులో కేట్ నాగ్ జీ అమర్సీ అను ప్రసిద్ధవర్తకుడు కాలికటునుండి వైనాడుకుపోవు రోడ్డుప్రక్కన కాలికట్టుకు నాలుగుమైళ్లదూరములోనుండు మలపరంబవద్దనుండే రూ౹ ౫౦౦౦౦ ల విలువగల తనఆస్తిని దానముచేసినట్లు కాలికట్టులోని "హిందూ"పత్రిక విలేఖరి తెలిపినదట ఆ భవనముపూర్తియైనతర్వాత ప్రవేశోత్సవము జరుపుటకై సర్దారు వల్లభ్ భాయిపటేలుగారు ప్రార్థితులైనారట ఫిబ్రవరి ఆఖరులోగా ప్రవేశోత్సవము జరుగగలదట

బాణావతివిద్య

అడ్లూరు (స్వ-వి) ౨౯-౧-౧౯౪౨

నల్లగొండతాలూకాలో అడ్లూరిగ్రామములో ఆదివారం నాడు ౨౩-౧-౧౯౪౨. రోజు రాత్రి మరియు రెండవనాడు మొత్తముకలిపి నాల్గుగృహములుకాలి భస్మీపటల మైపోయినవి. ఇందులకు కారణము బాణావతిఅనియు ఇచటమున్నవారు బాణావతీవిద్యను నేర్చినవారుగలరనియు ప్రజలు చెప్పుచున్నారు. గతసంవత్సరము తోణుపునూరు దుర్గయ్యఅను సాహుకారుపై బాణావతిప్రయోగము వల్ల పెట్టెలలోనివస్త్రములు, దండెముపై వస్త్రములు, కొలుట యీనగలుమాయమైపోవుటయు నీళ్లకుండలవద్ద దొరకుటయు ఇట్టెన్నియో విధములు భస్మీకరణజర్గి గొప్పగొప్ప భూతవైద్యులవలన కూడా ఫలితములేకపోయెను. ఈగ్రామపు శేఖసిందీయగు వెంకటదాసుగారి కుమారుడగు సత్తయ్య నవయువకుడు ౧౨ సంవత్సరముల వయస్సు గలవాడు యెచటినుండియో బాణావతీవిద్యను నేర్చుకొనినాడు. ఈతనివల్లనే పైచెప్పబడిన తోణుపునూరుదుర్గయ్య విముక్తుడై నేటికి దాదాపు సంవత్సరము కావచ్చినది ప్రస్తుతము మాత్రము నిప్పులేకుండానే నాల్గుఇండ్లు కాలుటవలన ప్రజలు తమతమగృహములపైని కప్పులను తీసివైచినారు. చలివలన బహుబాధితులవుచున్నారు,

ప్రజలుబహుఆందోళన పడుచున్నారు దఫేదారుగారువచ్చి యీవిషయాన్ని చూచారు.

హైదరాబాదు హరిజనసేవకసంఘ కార్యదర్శిగారిరాక

(ఓ-వి) ఖమ్మం మెట్టు, ౨౯-౧-౪౨

ఈమధ్యాహ్నము, హైదరాబాదుహరిజనసేవకసంఘకార్యదర్శి శ్రీపట్టాభిరాంగారు ౩ గంటలబండిలో మాఖమ్మంమెట్టునందుదిగిరి, స్థానిక హరిజనసేవాసంఘ అధ్యక్ష కార్యదర్శులు నిర్వాహకసభ్యులతోసహా స్టేషనున దుమారికిస్వాగత మొసంగిరి. పట్టాభిరాంగారు పి డబ్ల్యు.డి వారిబంగళాలోదిగిరి, కొంతసేపు యిష్టాగోష్ఠిజరిగినపిదప స్థానికహరిజనపాఠశాలలను, హరిజనవాడలను వీక్షించిరి, కార్యనిర్వాహకసభ్యులకు విందొసంగబడెను సాయంత్రముసుమారు రెండుగంటలసేపు స్థానికహరిజన సేవాసంఘకార్యనిర్వాహకసభ్యులు పట్టాభిరాంగారితో ముచ్చటించిరి. వారునూతనముకు కావలసినవివరములను పూర్తిగావ్రాసుకొనిరి.

వీరుమదరాసునందు కొండంబొకంహరిజనపారిశ్రామికసాధ్యాలనువీక్షించి, అపద్ధతులపై హైదరాబాదునందునూ హరిజన పరిశ్రమాలయమును స్థాపించుటకుద్దేశించినట్లు తెలియుచున్నది. రేపుఉదయం వీరుమదరాసు వెళ్ళుదురు.

రైలుప్రమాదము

(విలేఖరి) ఖమ్మం, జనవరి ౩౦

ఖమ్మంమెట్టు, చింతకానిస్టేషనులమధ్య యీవుదయం ఎక్స్‌ప్రెసునుండి ఒక స్త్రీ క్రిందపడినది. దెబ్బలుబలముగాతగిలెను. ఆమెవయస్సు దాదాపు ముప్పదిఐదువుండును. కొన్నూరునుండి బెంగుళూరుప్రయాణము చేయుచున్నట్లు తెలియవచ్చినది. వెంటపదిసంవత్సరముల బాలికకలదు. స్త్రీ ప్రమాదస్థితియందున్నది. ఆమెఅదేఎక్స్‌ప్రెస్సులో వెనుకకు ఖమ్మంస్టేషనుకు కొనిరాబడెను- ప్రస్తుతము హాస్పటలునందు చికిత్స గావించుచున్నారు.

శ్రీ వేణుగోపాలకృష్ణపుస్తక భాండాగారము వేంసూరు

(ఓ.వి) ౨౬-౧-౪౨

ఈరోజున మాగ్రంథాలయములో అనుకోని తాత్కాలికసమావేశం జరిగినది. శ్రీయుతులు మాదిరాజు రామకోటీశ్వరరావు (హైకోర్టు వకీలు) గారున్నూ, కొల్లూరు ఉమామహేశ్వరరావు జమీందారు గారున్నూ, ఇంకా కార్యనిర్వాహకవర్గంవారున్నూ సమావేశమైనారు. శ్రీ రామకోటీశ్వరరావు గారు గ్రంథాలయంఎదుగుబొదుగు అను సమీక్షచేసి అభివృద్ధిదాయకమైన కొన్ని సూచనలనుచేశారు. నూతనభవన నిర్మాణవిషయమాలోచించి త్వరలో కార్యాచరణకు పూనుకొనుటకు ఏకగీవముగా అభిప్రాయపడినారు- తరువాత శ్రీ రామకోటీశ్వరరావుగారు తమ అమూల్యాభిప్రాయాన్ని వ్రాసిఇచ్చినారు. సమావేశం చక్కగా ముగించబడినది,

---

కాలమాన పరిస్థితులు

పశువులకుసరిగా మేత లభించక పోవుటవలన శుష్కించిపోవుచున్నవి. మాఫీలు లభించకపోవుటవలనను పంటసాదైవంమువలనను అధికసంఖ్యాకులగురైతులు అప్పులపాలై అన్నమా రామచంద్రాయని మొఱలిడుచున్నారు. కొలుమరియు మఖ్తాపై ఆధారపడినట్రైతులస్థితి మరీ దుర్భరముగానున్నది. కూలీలగతి అధ్వాన్నముగానున్నది- పాట్టకోసలాంతరాగఘుతై చెన్నపట్టణము (మద్రాసు)మున్నగుప్రాంతములకు వెళ్లినట్టి ప్రజలుయుద్ధభయముచే తమతమస్వస్థలములకు తిరిగి చేరుకొనుచున్నారు. బావులలోనీరులేక మళ్లీమళ్లీపూడికలు తీయించబడుచున్నవి. చెరువులు జలశూన్యము లైనవి- రాబోవు వేసవికాలము యెట్లు గడుమనోయని వాపోవుచున్నారు. ప్రభుత్వముమమ్ము యెప్పుడు కరుణించునోయని వేచియున్నారు-

ఇట్లు తమకృపాభిలాషి,

జీ. యస్. గుప్త ఆంధ్రఆర్గనైజర్,

పెద్దముల్

గుల్బర్గా (ఓ-వి) ౨౮-౧-౧౯౪౨

ఇక్కడను యితరగ్రామాలలోను కూలీలకు కూలీదొరకుటలేదు. ధాన్యంమరియు బట్టలధరలు హెచ్చినందుచే జనులుకష్టపడుచున్నారు. బట్టలు నేసేవారుమాలుధరలుహెచ్చినందుచే పనివదలుకొని నిరాకూలికై వెతుకుచున్నారు, కాలపరిమితమాచి రైతులకు అప్పుయిచ్చేవారుకూడ యెవరునులేరు- ఒకవేళయిచ్చిన హెచ్చువడ్డీపైన ఇచ్చుచున్నారు. దీనివల్లరైతులు చాలహీనస్థితిలోవున్నారు. కాని మద్యపానంతగ్గలేదు.

గ్రామాలలో త్రాగునీటిబావులు చాలచెడుస్థితిలోయున్నవి- దీనినుండిజనులఆరోగ్యంచెడుచున్నది. మరియు యిప్పుడే త్రాగుటకు నీళ్ళులేవు. ఇకముందుయెండాకాలంలో జనులకు పశువులకు నీటికిచాలకష్టంకాగలదు- కొన్నిదినములక్రిందట భూములకొలతచేసేందుకు జిల్లానుండిపెద్ద రింగుసర్కిల్ అధికారిగారువచ్చిరి. కొన్నిభూములుబసచేసి భూములకొలతచేసిరి- కాని పన్నులు ఎక్కువగా విధించినారని తెలియుచున్నది-

---

"నా కంఠంలో ప్రాణం ఉండగా జర్మనీ ఓడిపోదు"

హిట్లరు అధికార స్వీకరణ నవమ వార్షికోత్సవ ప్రసంగము

హిట్లరు జర్మనుఘాన్సిలరు అధికారము స్వీకరించి ఇపుడు గతించినది. కావున ఈ నవమ వార్షికోత్సవదినమ్మున బర్లినునండి జర్మనుప్రజలకు హిట్లరు రేడియోలో ఉపన్యసించుచు ఇవతరించినది ఇట్లెను –

గడచినవ్యవహారములను మరొకపర్యాయము పరిశీలించి, కారణములు, పరిణామము, విజయమును గురించి ఆలోచించుటమంచిది ప్రస్తుత సంగ్రామమును గత సంగ్రామముతో పోల్చి అనేకులు మాట్లాడుతారు-ప్రస్తుతసంగ్రామము రాజకీయనిర్మాణ సంబంధమైన యుద్ధము కాదు-అందుకు వేరేకారణాలున్నవి-దీనికి బాధ్యత ముఖ్యముగా బ్రిటనుదే-యూరపుచీలియుండవలెనని బ్రిటను కోరినది- స్వలాభముకొరకు బ్రిటను జర్మనీపై యుద్ధము ప్రారంభించినది-ఇంగ్లీషువారు నవమంతరమున నీరిపట్టినవారు-జర్మనీ గొప్పబలిష్ఠమైనసామ్రాజ్యముగానుండినప్పుడు ఇంగ్లాండు కేవలము ఒకచిన్న పచ్చనిలంకగావుండినది-గతసంగ్రామములో జర్మనీ తన పొరపాటు వల్లనే ఓడిపోయినదికాని బ్రిటనయొక్కశక్తివల్లకాదు- ఒక్కొక్కప్పుడు సైనికుల అంకెచే మాపార్టీభిన్నమని చూపుదురు ఒకటిగా దుంగరంనుండి గాగావరకు యుద్ధముసాగించినరీతినే మాపార్టీవిస్తాపించిరి- అందువల్లవారు నిజమైనసైనికులు, వారు పార్టీకొరకే జీవించుచున్నారు-పార్టీనిరోధమొంచ్చిన నమిష్టిభావమేఇప్పుడు పెరిగివ్యాపించి దేశమునంతయు ఆవరించినది నేను యుద్ధమునుగురించి ఎక్కువమాట్లాడినాను-నేను ఇంగ్లాండు,ఇటలీ,జపాను మాడింటితో ఒడంబడికకు ప్రయత్నముచేసినాను- ఇంగ్లాండుతో ఒడంబడికచేసుకొనుటకు జరిపినప్రతిప్రయత్నము నిష్ఫలమైపోయినది యూదులను గురించి నేనుమాట్లాడను- మనమువారిని రెట్లు ద్వేషించుకొలా వారుకూడామనలను అట్లుద్వేషింతురు-యూదులైనను నాశనంకావలెను, జర్మనుఆర్యప్రజలైనను నాశనంకావలెను-అప్పుడే యీ యుద్ధముముగియగలదు- ఇటలీతో ఒప్పందము కుదుర్చుకొనకలిగినందుకు నాకు సంతోషముగానున్నది-అయినను యూనికమస్యము కొకతాలీయముకాదు- రెండుదేశాలకుకూడ ఇద్దరుశత్రువులుండిరి-టలీవారు ఇంగ్లాండునుండి ఏమిగూడిసుకొనలేదు-మనము ఇంగ్లాండునుండి గాని అమెరికానుండిగాని ఏమియుకోరుటలేదు- ఇటీవలజపానుకూడ మనతో చేరినది- ఈవిధముగా లేనివారు ముగ్గురున్నేహితులైరి- మనసైన్యము ప్రపంచములోకెల్ల బలిష్ఠమైనది- నవిమానబలముకూడ ప్రపంచంలోకెల్ల బలిష్ఠమైనది- మన శత్రువుకు సంఖ్యాధిక్యత వుండవచ్చును- కాని కసంతకాలానికి ఆరవితో పరిశుద్ధమైనవారలు-యుద్ధమార్గము, విజయమార్గముతప్ప మరేమార్గము మనకులేదు-అమార్గము చిక్కగా, కష్టముగా ఉండుగాక

జర్మనురాజ్యముయొక్క సేవలో నేను తొలి సైనికుడు గానున్నట్లు నేను నాకు తోచుచున్నది. నేను కుపాళపట్టిడినములలో బాధ్యతను నేను నిర్వర్తించినాను-నేడుగూడ అదేవిధముగా నిశ్చయముగా బాధ్యతము నిర్వర్తించుచున్నాను- దేశములోనుండే జర్మనులారా, మందుగుండు సామగ్రి తయారుకను యెక్కువగా తయారుచేయుడని మిమ్ములను కోరుచున్నాను- అదేవిధముగా ఆ యుద్ధరంగములోని అసంఖ్యాకమైన మీసోదరులు ప్రాణాలను మీరు కాపాడగలరు. కార్మికులు శక్తివంచనలేక వానినియుద్ధరంగమునకుచేర్చవలెను-యుద్ధరంగములోనివారు తమధర్మమునునిర్వర్తింతురు. ఆవిషయమై దేశములోనివారు విస్సంకోచముగా ఉండవచ్చును-ఈయుద్ధము ఒక్క జర్మను ప్రజలకొరకేగాదు-యావత్తు యూరపుకొరకు మానవాళికొరకు సాగించబడుచున్నది."

జెకోస్లోవాకియా

జెకోస్లోవాకియా చిన్నవిపాదమైన భూఖండము. ఇదిజర్మనీకి ఆస్ట్రియాకు సమీపములో తూర్పునవున్నది పైరెండుదేశములను పటకొయము ఒక్కఅనవె ఈదేశమును చుట్టియున్నవి. తూర్పు వ,ఉత్తరమున పోలెండుదేశమును, దక్షిణమున హంగేరిదేశము లున్నవి

జెకోస్లోవాకియా పర్వతములతోను ఎత్తయినప్రదేశములతోను,బయళ్లతోనుకూడుకొనియున్న దేశము, యూరపులోనున్న సారవంతమైన అడవిప్రదేశములు ఈదేశములోకొన్నికలవు ప్రజానుముదాయములో చాలను దివ్యవసాయముచేయుదురు మిగతవారు వర్తకము పరిశ్రమ.ఆయందు పాల్గొందురు పల్లెభూముల బీటుగడ్డ ధాన్యము, సారాయిబందుటకుపనికివచ్చును చిరకపుబాగిపైరగును మెటభూములలో బంగాళదుంపలు రైఅను కొయధాన్యములుట్టు ముఖ్యమైన పంటలు.

జెకోస్లోవాకియాయొక్క ఖనిజ పద దాం ప్రాముఖ్యమైనది- బొగ్గులిగ్నైటు, అధికముగా దొరుకును, కొంచెము ముడిఇనుముకూడా దొరుకును ఇచ్చటగొప్ప పంచదారపరిశ్రమకలదు. ఈదేశప్రసారాయిప్రశస్తమైనది విస్తారముగా బొగ్గు,ముడిఇనుము ఈదేశములలోపలి మలాభసాటియైనవిషయము. యూరప్ లో యుద్ధమునకైకావలసిన ఆయుధసామగ్రి చేయుటకుగొప్పఇనుము, ఉక్కు కర్మాగారములుజెకోస్లోవాకియాలోకొన్నికలవు గాజు,పింగాణీ, మద్యసామానులకు సంబంధించినవియును ఇతర పరిశ్రమలు, నేతపరిశ్రమకు చెందినవియున్నూ నూలు,ఉన్ని,ఎల్లిగెపెవార, జనపనార,పట్టుమొదలగునాటిమిల్లులుకలవు,

తనరాజ్యమును వ్యాప్తిపొందించుటకునుముందుజరుగబోవుయుద్ధములు నడుపుటకు కావలసిన యుద్ధపరికరములుచేయు కర్మాగారములుసంపాదించుటకు నిశ్చయమైయున్న నాయకునిలక్షించుటనుజెకోస్లోవాకియా ఒకవిలువయైనసాధనమని వేరెచెప్పనక్కరలేదు. ఆస్ట్రియాను కలుపుకొనినతరువాత జెకోస్లోవకియా జర్మనీకిసమీపమునకువచ్చినది ఆస్ట్రియాజర్మనీలంటోక్కిభవించిన కొద్దినెలలతరువాతనేహిట్లరుజెకోస్లోవాకియామీద తనయధికారమునుచూపుటలో ఆశ్చర్యమేమియులేదు- ఈదేశపుసరిహద్దులలో చాలామందిజర్మనులుతమతుపృత్తులలోయుండి సుఖశాంతులతో చాలఏండ్లతరబడి కాలము గడుపుచుండిరి. హిట్లరుసిద్ధాంతముప్రకారముగనుదేటనుజర్మనులను పిలువబడువిదేశులు ఇతరులచేపరిపాలింపబడుటవలన అనస్వాతంత్ర్యగానిరాశమునుపొందిరి- అందుచేత ఆప్రాంతములోనున్నప్రజలను,దేశమునుజర్మనీలో కలుపవలెనని హిట్లరొకగర్గోలం లేవదీసెను,

చాలవాదమైనతరువాత,యూరప్ మీద ఒకపెద్దబందవడు స్థితివచ్చినప్పుడు,చెక్కులు ప్రపంచశాంతిని నిలబెట్టుటకుఔదార్యముతో ఉపప్రదేశములనిచ్చుటకుఒప్పుకొనిరి- బలసాహసములతోను తెక్కనహిట్లరువానియనుచరులు ఆప్రదేశములలోప్రవేశించి జెకోస్లోవాకియాదేశమును చాలమట్టుకు కబళించిరి-ఇదిజరిగినది పిలువగానుమాత్రమేజర్మనులు తృప్తిచెందిరి తరువాత ఆస్వాత్రమైనను హెచ్చరికసీయకుండా ఈనాయు హిట్లరుయొక్కసంఘజెకోస్లోవాకియాఅంతయుప్రవేశించి ఆక్రమించుకొనినది- గొప్ప జర్మనుసేవలును,వాయుదళములును, ఈవిధముగావ్యాపించుపన్నగమీదబడ తెక్కులకు లొంగిపోవుట తప్పమరొకమార్గములేనట్టు...

కానీతమిక్కలిబలకాలులు,సాహసవీరులు జర్మనులకుతమదేశమునుఆక్రమించుకొనిరు ...టికిచ్చిరి ...లొంగిపోయి ...చినవ... ఆయుధములు ...

—(...న్యూస్ లెటర్)

ఆచారిగారితో అభిప్రాయభేదము

భయపడ వలసినదికాదని గాంధిమహాత్ముని వివరణ

"రాజగోపాలాచారిగారికిని మాకును కారణమేమిటి? వారునుమీరును ఒకరికొకరు దూరమైపోవుచున్నట్లు కనపడుచున్నారేమి? అనుప్రశ్నకు జవాబుగా గాంధిమహాత్ముడు ఫిబ్రవరి ౧వ తేదివాటి "హరిజన్"పత్రికలో ఇట్లు వ్రాసినారు.

"అవును అట్లే కనపడుచున్నను కాని నిజము కాదు ఇట్లుదూరమైపోవుచున్నట్లు కనపడుటవల్ల మరల దగ్గరకువచ్చుట ఒకరికొకరు స్పష్టముగా అర్థము చేసికొనుట జరుగును వారిని నేను అనుమానాస్పదముకానిది వారిఅభిప్రాయాలను ప్రజలు అనుసరించుటకు, వాటిని పూర్తిగా ప్రచారము చేయవలసినదని నేను వారిని ప్రోత్సహించినప్పుడు తన అభిప్రాయాలను సంతోషముగా అణచిపెట్టుకొనియుండెడివారే

ఒకేలక్ష్యానికి రెండుభిన్నములు మార్గాలు మాత్రమేకాదు వారుసెప్పిమార్గమునకులోక్కానతో అసంగతి తాను తెలుసుకొన్న వెంటనే మరలతాను కనుగొనగలరు, నాతప్పుమార్గమని తెలుసుకొన్నచో నేనుకూడ అట్లే చేతును, అందుచేత రాజగోపాలాచారిగారి విషయమై భయపడవలసిన అవసరము ఏమియు లేదని నాభావము- నన్ను ఈవిషయమై ప్రశ్నలు వేయువారందరికీ నా అభిప్రాయము తెలుపవలసినదని కోరుచున్నాను-

---

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లకొనువారికై

సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటు ప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతిశతి 5 వంతు ముందుగా చెల్లింపవలయును. రు 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాతి బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతిశతి 5 గాని అంతకన్నతక్కువగాని చెల్లింపవలయును, మిగత మొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వారిసౌకర్యాను సారము చెల్లింపవలయును.

(4) బాండు విలువను పూర్తిచేయుటకై చెల్లింపబడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డీయిచ్చెదరు.

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండుమొత్తము పూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశతి 2 1/2 వడ్డీఆగిపోయి, బాండు దియివ్వబడినతేనుండి సరియైనవడ్డీ చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అమ్మదలచినయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియుకమీషను లేకుండచేయిచ్చి దానిపైయింకా చెల్లించవలసినపైకమును పట్టుకొని మిగత పైకమునిత్తురు.

హైదరాబాదు-దక్కన్ | మేనేజరు.

28—8—40 | కె. జె.. వికాజీ

చందాదారులకు మనవి

... బాకీలు వ్రాయబడును ... చేయబడెను. దయచేసి బాకీ వెంటనే పంపించి సహకరింపగోరెదను

మేనేజరు గోలకొండపత్రిక

Golkonda Patrika

Volu 16 — No 76 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | **5—2—1942**

స్థానిక వార్తలు

టపాస్టాంపులు అంటించుటకు బదులుగా అచ్చుకొట్టుయంత్రము దొరకును అది ఆగ్నిస్కం పెనీ, హైద్రాబాదువారివద్ద లాకం కల్దారులకు దొరకును- దాన్నికొని టపావారికి [illegible] ఇచ్చుకొంటె ఆమొత్తమునకుతగిన ముద్రలిత్తురు అవి అయిపోవునరకు వాడుకొనియుండ [illegible] ఇచ్చుకొనుచు వాడుకొనుచుండ వచ్చును, అని తపా ప్రకటనశాఖవారు ప్రకటించుచున్నారు-

... ...

బేగంబజారులోని జ్ఞానవర్ధని సంఘమువారు ఆయుర్వేద వైద్యులను సదర్ దవాఖానాలో పని చేసినవారునగు రంగాచార్యులు గారు అలహాబాదులో కుంభమేళలో సేవచేయుటకు వెళ్ళి అక్కడనే ఆకస్మాత్తుగా మరణించినందున వారి విసరించిన విషాద తీర్మానమును కావించిరి-

... ...

పెషావరువారగు ఖాన్‌బహద్దరు సాదుల్లాఖాన్ అనువారు హైద్రాబాదుకు గతవారమువచ్చిరి-పెషావరులో ఇస్లామియా కాలేజీవారు పెట్టినారు దానికి హైద్రాబాదుప్రభుత్వమువారు ఒకటి న్నరలక్షరూపాయిలు ఇచ్చియుండిరి. ఇంకా చాలామొత్తము కావలెనని అనుకుటకున్నా వారి కాలేజీలోని పట్టభద్రులకు ఉస్మానియాపీఠము పక్షాన పరీక్షలు లేక సనదులుఇచ్చుట కంగీకరించుటకై ప్రయత్నము చేయుటకైవారువచ్చినారు

... ...

హైద్రాబాదుశాసనసభ [illegible] నాడుజరుగును- అప్పుడుప్రధానామాత్యులుగారు కొన్ని ముఖ్యప్రకటనలు చేయుచున్నారని వినవచ్చు చున్నది,

... ...

ఫర్వరి [illegible] తేదీలలో బేగంపేటకువచ్చిన యుద్ధపరికరాలతోకూడిన స్పెషల్ బండినిచూచుటకు హైద్రాబాదుసికింద్రాబాదుప్రజలు గుంపులుగుంపులుగావెళ్ళిరి- సుమారుగలక్షమందిఆచ్చటకూడిరి- స్పెషల్ రైలునుచూచుటలో జనులు చాలా ఉత్సాహమునుకనబరిచిరి- ఆ సేకులు-అనగా [illegible] డిజనులు-రైలుటికెట్లు [illegible] పోజాల [illegible] పోయిరని తెలియవచ్చుచున్నది-

... ...

హైదరాబాదురాష్ట్రములోనున్న క్షామపరిస్థితులేర్పడినందున ప్రభుత్వమువారీక్రిందివిధము గాఏర్పాటులుచేయుచున్నారని తెలియవచ్చుచున్నది- ధాన్యమూఎగుమతులుతగ్గించి దిగుమతులకు అవకాశమిత్తురు. ధాన్యమునుకూడబెట్టుటకుగూడ ప్రయత్నముచేయుచున్నారు. మేతలవిషయమైవరంగల్ కరీంనగరు,నల్లగొండ,మహిబూబునగరు, రాయచూరు,గుల్బర్గా,బీదర్ జిల్లాలలో ఆడవులందలి సంరక్షితభాగాలలో వ్యవసాయపశువులకు యీ ఫసలిసంవత్సరాంతమువరకు ఉచితంగా మేపుకొనుటకుసెలవిచ్చుచున్నారు. రమణాలలోగడ్డి కోసుకోనిత్తురు- పర్బనీలోవిరమణాలలోనిగడ్డికోసి కుప్పవేయింతురు-అట్టిగడ్డి రైతులకమ్మబడును. రెండవది ఎండకాలములోనీటియిబ్బందిలేకుండా చేయువిషయమును ప్రభుత్వమువారాలోచించుచున్నారు, చెరువులను తాత్కాలికంగాకాలువలుతీయించి పశువులకు నీరుసప్లయి చేయింతురు ప్రతితాలూకాకు [illegible] రూపాయీలు బావులకొరకుఇచ్చుటరేకాక ఇంకను అవసరమైతే ఎక్కువకైకం ఇయ్యనున్నారు-

గుల్బర్గాలోని కూలివారి చేసుకొనువారికి [illegible] రూ. ఖర్చుచేయుచున్నారు- నారాయణపేటవారికి పరిశ్రమలనేర్పాటుచేసి సహాయముచేయుచున్నారు- క్షామకాలపుపనులను సాగించి బీదలకుసహాయపడుటకు సుబేదారులకు ఆజ్ఞయియ్యనైనది-

భువన విజయ సప్తాహము

కృష్ణదేవరాయ భాషానిలయమువారి భువనవిజయసప్తాహము రెండవదినోత్సవము రాజా బహద్దరు వేంకటరామారెడ్డిగారిఅధ్యక్షతలో ప్రారంభమయ్యెను-వారు కృష్ణరాయల కవితాపోషణను కళాపోషణము అనాటివైభవాన్నిగురించి మాట్లాడుచు "కేవలం పాతకాలములోని మనవారు పెద్దవారు-వారు గొప్పగొప్పపనులు చేసిపోయిరి అని [illegible] సంతోషపడితే మనకుమాత్రం ఏమిన్నీ వృద్ధికలుగనేరదు- మనపెద్దలు బోధించిన విషయాలనుస్వీకరించి వారికంటెమనం గొప్పపనులుచేసేదానికి ప్రయత్నించవలెను" అని తెలిపిరి- తర్వాత ప్రబంధయుగసమీక్షనుగురించి కోటమర్తినాగేశ్వరశర్మగారుమాట్లాడిరి-ఓగిరాలసుబ్బారావుగారుప్రశంసాపద్యములను చదివిరి-విద్వాన్ పెల్లూరికేంకటరమణయ్యగారు పెద్దనతిమ్మకవుల స్త్రీపాత్రరచనను గురించి ఉపన్యాసమిచ్చిరి-వరూధిని సత్యభామల పాత్రపోషణను ఉభయకవులెట్లుచేసిరో సోదాహరణముగా చూపిరి. తర్వాత పి.జే.శర్మగారు నూచిపూడి భామాకలాపమును ప్రదర్శించిరి-దీనినిచూచుటకై జనులు [illegible] రిని ఊపిరితిరుగనట్లుగా వినబడిరి- ఇంతటి జనసమ్మర్దమెన్నడును ఈగ్రంథాలయములో కనియుండలేదు, సోమవారమునాడు రాజా సోమేశ్వరరావు బహద్దరుగారు అధ్యక్షతవహించవలసియుండెను-కాని వారురానందున మైసూరునుండి వచ్చిన సుప్రసిద్ధవిద్వాంసులగు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మవారే అధ్యక్షులైరి-వారు [illegible] గంటకాలమునకుపైగా శ్రీకృష్ణరాయల ఆముక్తమాల్యదారచనావిశేషములను గురించిమాట్లాడిరి-రాయలమాతృభాష కర్ణాటకమేమోఅని అనుమానించిరి-వారికైరి కొంత కన్నడమని తెలిపిరి- వారి పదప్రయోగములు సంస్కృతాంధ్రకవు లెవ్వరున్ను వాయనిపద్ధతిపైనున్నవని నిరూపించిరి- వారి వర్ణనలలోనుకూడా కవులెవ్వరును వర్ణించనివర్ణనలున్నవని కొన్నిపద్యాలుచదివివివరించిరి-తర్వాత విద్వాన్ కే- నరసింహశాస్త్రిగారు ధూర్జటి రామకృష్ణులయొక్క భక్తికవితనుగురించిమాట్లాడిరి-శ్రీ వి-విశ్వనాథశాస్త్రిగారు కృష్ణరాయలనుగూర్చిన ప్రశంసాపద్యాలను చదివిరి- తర్వాత సంగీతకాలక్షేపము జరిగెను.

మంగళవారమునాడు శ్రీయుత రామకృష్ణారెడ్డి దేశముఖుగారుఅధ్యక్షతవహించికార్యక్రమమును నడిపిరి- వారికి వారికి అస్వస్థతగా నున్నందున అధ్యక్షోపన్యాసమిచ్చిన తర్వాత కొంతకాలము కార్యక్రమమును నడిపివెళ్లిపోయిరి- అటుతర్వాత శ్రీబూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించిరి- గాడేపల్లి సూర్యప్రకాశరావుగారు విజయనగరములోనిశిల్పములనుగురించినవ్యాసమునుచదివిరి- అటుతర్వాత పత్రివిశ్వేశ్వరశాస్త్రిగారు రచించిన పద్యాలనుచదివిరి- వారిపద్యాలను సభ్యులుబాగా ఆనందించిరి- అటుపై తూములూరి రామకృష్ణమూర్తిగారు శ్లేషకవితను గురించిమాట్లాడిరి- తర్వాత శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు జయదేవునిగురించి ఒక విపులమగు ఉపన్యాసమిచ్చి అతనురచించిన అష్టపదులను మధురంగాపాడి సభ్యులబ్రహ్మానంద భరితులనుగాజేసిరి.

విదేశ వార్తలు

పార్లమెంటులో చర్చిలు గారి విజయము

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో జనవరి [illegible] తేదిన చర్చిల్ గారియందు సభవారికి విశ్వాసమున్నదను ప్రతిపాదనమునుగూర్చినచర్చకు చర్చిలు గారు సమాధానమిచ్చిన తర్వాత సభవారు ఓటు నిచ్చిరి. ప్రతిపాదనకు [illegible] మంది అనుకూలముగను, ఒక్కరుమాత్రమే ప్రతికూలముగను ఓటు నిచ్చిరి-ఈవిధముగ చర్చిలుగారికి అఖండవిజయము చేకూరినది.

రూజ్వెల్టు గారి షష్టిపూర్తి సందేశము

రూజ్వెల్టుగారు తమషష్టిపూర్తి సందర్భమున జనవరి [illegible] తేదిన తమదేశీయులందరిని ఉద్దేశించి గావించినఉపన్యాసమందు "భవిష్యత్తునుగురించి మనకు బ్రహ్మాండమైనవిశ్వాసమున్నది-మనము విజయము పొందుదుమనియు, అప్పుడు ఏర్పడు శాంతివల్ల మానవజాతి నాశనానికేగాక భద్రతకై మనముచేయుకృషి మరీవిజయమగుననియు మనకు విశ్వాసమున్నది" అని చెప్పిరి.

కనడాకు యుద్ధభయము

కనడాపార్లమెంటులో మొదటిసభయగు కామన్సుసభలో జనవరి [illegible] తేదిన ప్రధాని మెకంజికింగుగారుఉపన్యసించుచు కనడాకు ఉపద్రవభయములేదనుమాటలేదనిచెప్పిరి. అందువల్లకనడాలో భేద్యస్థానములకు చాలినంతరక్షణలను ఏర్పాటుచేయుచున్నను, అట్లాంటిక్ సముద్రమార్గములందు రక్షణకై నౌకలనునిలుపుచున్నను కనడావారు మిత్రమండలిపక్షమును దుర్బలపరచినవారలగుదురు అనిచెప్పిరి.

ఆస్ట్రేలియాసేనకై శత్రుదీవుల వినియోగము

ఆస్ట్రేలియాప్రభుత్వపు సైనికశాఖమంత్రియగు ఫోర్డుగారు తమప్రభుత్వము బ్రిటిషుప్రభుత్వముచే ఆస్ట్రేలియాకుపంపించబడిన శత్రురాజ్య ఆ దీవులలో మిత్రమండలియెడ అనుకూలభావము జనుగలవారలను వారలకిష్టమైనచో ఆస్ట్రేలియా సేనలో చేర్పించుకొననిశ్చయించినట్లు జనవరి [illegible] వతేదిన ప్రకటించినారు-

ఉత్తరఐర్లెండులో అమెరికాసేనల ఆక్షేపణ

అమెరికానుండి కొన్ని సేనలువచ్చి ఉత్తరఐర్లెండులోదిగినట్లు ఇదివరలో చూచియుంటిమి-ఈసేనలకు స్వాగతమొసగుచు బ్రిటిషుప్రభుత్వపు మానవశాఖామంత్రియగు సర్ ఆర్చిబాల్డుసింక్లేరుగారు "బహుశామీరుఈదీవిపై మనకందరికినిసమానుడైన శత్రువుపైదెబ్బతీయవచ్చును. ఇక్కడినుండి మీరుయుద్ధమున శత్రువుయొక్క ప్రదేశములోనికిలాగుకొనిపోయి, యూరపులో బాధితులైన ప్రజలను విముక్తులనుచేయగలరు అదినమ్మకము" అనిచెప్పిరి, ఈసేనయంతయును [illegible] ఏండ్లవయస్సుగలసైనికులతో ఎక్కువగానిండియున్నది. వీరలు పూర్వమహాయుద్ధములో పాల్గొనినట్టివారుకారు-

ఈసేనవచ్చినందుకు ఉత్తరఐర్లాండు ప్రధాని సంతోషమును ప్రకటించినాడు- కాని దక్షిణ ఐర్లెండు అధ్యక్షుడగు డివెలరాగారు ఈసేనలు వచ్చినవిషయమై బ్రిటిషుప్రభుత్వముగానిఅమెరికాగాని తమప్రభుత్వమునుసలహా అడగలేదనిఆక్షేపణదెలిపినారు [illegible] ఏండ్లక్రిందట ఐరిషుజాతిం డుకాలుగ చీల్చినందువల్లగదా ఇట్లుజరిగినదని వాపోయినారు. ఈభేదతంత్రము మహా క్రూరమైనతప్పులలో నొకటియనుచు పోరెండును చీలికలుచేయుటకంటె ఇది భిన్నమేమీ కాదనినారు-కాని తుదకుడివెలరాగారు ఐర్లెండు ప్రజలకు అమెరికావారితో ద్వేషములేదనినారు:

ఇందుకు ఉత్తరఐర్లాండుప్రధాని ఆండ్రూస్ గారు తమరాజ్య వ్యవహారములలో జోక్యము కల్పించుకొనుటకు డివెలరాగారికి ఏమాత్రము హక్కులేదని సమాధానము చెప్పినారు-

అమెరికా,బ్రిటనుల యుద్ధసహకారము

అమెరికాబ్రిటనులయుద్ధసామగ్రులను కలిపి ఒకటిగాభావించివాటిసంబంధమునైన వ్యవహారములనరలోకించుటకై ఒకసంయుక్తసమితిని, ఇట్లేఉభయరాజ్యాలనౌకలవిషయములోను ముడిపదార్థముల విషయములలోను వేర్వేరుగా రెండుసంయుక్తసమితులను ఏర్పాటుచేసినట్లుకూ అమెరికా ప్రభుత్వమువారు జనవరి [illegible] తేదిన ప్రకటించినారు ఇదేవిధముగా అమెరికాబ్రిటనులతో కలిసినట్టి [illegible] రాజ్యాలముడిపదార్థములు మున్నగువివికూడ ఈమొత్తములోనే కలిపిచేయబడినవి.

అమెరికానుండిసేనలు అనేకమితిపదిచోట్లకు పంపబడినట్లు రూజ్వెల్టుగారు జనవరి [illegible] తేదిన తెలిపినారు-

ఐర్లెండులో జర్మనీకుట్ర

ఐరిష్‌రిపబ్లికన్ ఆర్మీ,అనుపార్టీవారితోఐర్లాండులో పారహాటులతో దిగినకొందరుజర్మనుఏజంట్లు కుట్రచేయుచున్నట్లు డివెలరాగారు జనవరి [illegible] తేదిన ఐరిషుపార్లమెంటుగుడెయిలుసభలోచెప్పినారు,

అమెరికా ఖండరాజ్యాల మహాసభ

రియోడిజానీరోలో జరుగుచుండిన అమెరికాఖండరాజ్యాల మహాసభ జనవరి [illegible] తేదితో ముగిసినది. ఈమహాసభకు [illegible] తేది ఉదయము అర్జెంటైనాపాలనీయ ప్రభుత్వపు రాయబారియు, జర్మనీఇటలీల రాయబారులును పోయిచూచిరి- ఈనాడు మహాసభవారు అట్లాంటిక్ వాగ్దానపత్రములోని అంశములను గుర్తించుటకును, పశ్చిమార్ధగోళమును యావత్తును శత్రువునుండిరక్షించుటకై ఈసభతోచేరిన ప్రతిరాజ్యము తనకిష్టమైన సహాయమునుచేయుటకును, అమెరికాఖండములోనిదికాని రాజ్యాలతో యుద్ధము చేయుచున్న అమెరికాఖండగతరాజ్యాలనన్నిటిని పోరాటముచేయని రాజ్యాలనుగ భావించుటకును, శత్రువులాక్రమించిన రాజ్యప్రభుత్వములుశత్రువులతో సహకారముచేయనిపక్షమున వాటితోనైతెగలిగియుండుటకును తీర్మానములను ఆమోదించిరి. ఈసభఫలితముగాపెరుగ్వే, బ్రెజిలు, బొలివియారాజ్యాలుజర్మనీ, ఇటలీ,జపానురాజ్యాలతోమైత్రిని త్రెంచుకొనినవి. మహాసభవల్లకలిన ముఖ్యఫలితములేమనగా, జర్మనీజపాను ఇటలీలతో మైత్రివిచ్ఛేదనము,అమెరికాఖండరాజ్యాలన్నిటిపరస్పరసహకారము, ఈరాజ్యాలనుండి జర్మనీ,జపాను ఇటలీలప్రచారమును అదేశాల ఖ్యాప్యాలచర్యలనుతొలగించివేయుట, ఆరాజ్యాలతో ఏ అమెరికాఖండరాజ్యాలలో ఏదిగానివేరేగా సంధిచేసికొనకూడదను నిశ్చయము ఇవి ముఖ్యమైనవి.

అమెరికాసంయుక్తరాజ్యాల సముద్రతీర ప్రదేశాలందుముఖ్యకేంద్రస్థానాలనుండిజర్మనీఇటలీజపాను దేశీయులను వెళ్ళిపోవలసినదనుఆజ్ఞచేయబడినది.

బ్రిటను, రష్యా, ఈరానులసంధి

బ్రిటను,రష్యా,ఈరాను రాజ్యముల ప్రభుత్వములకుదుర్చుకొనినసంధిని ఈరాను పార్లమెంటువారు బలపరచినారు.

అమెరికానౌకాశాఖవారి కార్యక్రమము

అమెరికాసంయుక్తరాజ్యపు నౌకాశాఖవారు తమనౌకాబలముఎక్కడగాని అప్రతిహతముగనుండునట్లు బలపరచుటకును, సముద్రములోతిరుగుచుండేశత్రునౌకలనుధ్వంసముచేసి సముద్రములో తమబలమునుస్థాపించుకొనుటకును, అమెరికావారిసేనలతోను, అమెరికామిత్రుల నౌకలతోను సేనలతోను సహకారముచేయుటకును, శత్రువుయొక్క వ్యాపారసముద్రముమీద సాగకుండచేయుటకును తమనౌకలసంఖ్యను వృద్ధిచేయనిర్ణయించినారు. ఇందుకై [illegible] డాలరులను ఖర్చుచేయుటకు తమరాజ్యశాసనసభయగు కాంగ్రెసుయొక్క అనుమతిని కోరినారు. ఇందులో సగముతో [illegible] టన్నుల యినుమును యోగించి నదలను నిర్మింతురు

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L